# పెర్త్ టెస్టులో భారత్ ఘన విజయం

న్యూఢిల్లీ : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టు ఘన విజయం సాధించింది. 534 పరుగుల భారీ లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన ఆతిథ్య ఆస్ట్రేలియా 238 పరుగులకే ఆలౌట్ కావడంతో టీమిండియా 295 రన్స్ తేడాతో గెలిచింది. ఓవర్‌నైట్ స్కోర్ 12/3తో నాలుగో రోజు ఆట కొనసాగించిన ఆసీస్ మరో ఐదు పరుగులు జోడించి ఉస్మాన్ ఖవాజా వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ ద్వయం కొద్దిసేపు భారత బౌలర్లను నిలువరించింది. ఐదో వికెట్‌కు ఈ జోడి 62 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. అయితే, మహ్మద్ సిరాజ్ ఓ అద్భుతమైన బంతితో స్మిత్‌ను బోల్తా కొట్టించాడు. ఈ క్రమంలోనే ట్రావిస్ హెడ్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్‌తో కలిసి స్కోర్ బోర్డును పరిగెత్తించాడు. 89 పరుగులు చేసి సెంచరీ వైపు దూసుకెళ్తున్న హెడ్‌ను బుమ్రా పెవిలియన్‌కు పంపాడు. దీంతో మార్ష్, హెడ్ నెలకొల్పిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం స్వల్ప వ్యవధిలోనే మిచెల్ మార్ష్ (47), మిచెల్ స్టార్క్ (12) వికెట్లను కోల్పోవడంతో ఆసీస్ ఓటమి ఖాయమైంది. చివరికి ఆతిథ్య జట్టు 58.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో 3 వికెట్లు తీశారు. అలాగే వాషింగ్టన్ సుందర్ 2, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 8 వికెట్లతో (మొదటి ఇన్నింగ్స్ లో 5, రెండో ఇన్నింగ్స్‌లో 3) రాణించిన కెప్టెన్ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా, ఈ విజయంతో ఐదు మ్యాచుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ 0-1తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. ఇక రెండో టెస్టు వచ్చే నెల 6 నుంచి 10వ తేదీ మధ్య అడిలైడ్‌లో జరగనుంది.

భారత్ తొలి ఇన్నింగ్స్: 150, రెండో ఇన్నింగ్స్: 487/6 డిక్లేర్

ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 104, రెండో ఇన్నింగ్స్: 238

# వచ్చే నెల రెండు ప్రయోగాలను చేపట్టనున్న ఇస్రో

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59, డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 రాకెట్లను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట షార్ లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు జరుగుతున్నాయి. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ బిల్డింగ్ లో పీఎస్ఎల్వీ సీ60 అనుసంధానం పనులు కొనసాగుతున్నాయి. పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న జరిగే పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

## మహారాష్ట్ర సీఎం పదవిపై ఉత్కంఠ... స్పందించిన అజిత్ పవార్

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ మద్దతు పలికారు. మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనేది ఇంకా తేలలేదు. సీఎం పదవి రేసులో ఫడ్నవీస్ ముందున్నారు. సీఎం, శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే కూడా అదే పదవిలో కొనసాగాలనుకుంటున్నారు. అత్యధిక సీట్లు గెలుచుకున్న తమ పార్టీకి సీఎం పదవి రావాలని బీజేపీ చెబుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అంశంపై అజిత్ పవార్ స్పందించారు. భాగస్వామ్య పార్టీలు కలిసి ముఖ్యమంత్రి పదవిపై నిర్ణయం తీసుకుంటాయని అజిత్ పవార్ వెల్లడించారు. అసెంబ్లీలో ఎన్సీపీ నేతగా తనను తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారని తెలిపారు. శివసేన నుంచి ఏక్‌నాథ్ షిండే, బీజేపీ నుంచి ఫడ్నవీస్ ఎన్నికైనట్లు తెలిపారు. తాము ముగ్గురం కూర్చొని ముఖ్యమంత్రి పదవిపై తుది నిర్ణయానికి వస్తామన్నారు. మహారాష్ట్ర శాసన సభ గడువు మంగళవారంతో ముగియనుంది. గెలిచిన కూటమి ఆ తర్వాత 24 గంటల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. లేదంటే రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మహాయుతి కూటమి భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 132, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన పార్టీ 57, అజిత్ పవార్‌కు చెందిన ఎన్సీపీ 41 స్థానాలను గెలుచుకున్నాయి. ప్రతిపక్ష ఎంవీఏ కూటమి నుంచి శివసేన (యూబీటీ) 20, కాంగ్రెస్ 16, ఎన్సీపీ (ఎస్పీ) 10 సీట్లు గెలుచుకున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 145 సీట్లు అవసరం.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం..

# విపక్షాల రచ్చతో ఎల్లుండికి వాయిదా

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. విపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. అయితే అదానీ లంచం వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంతో ఉభయ సభలు ఒక రోజంతా వాయిదా పడ్డాయి. దీంతో ఉభయ సభలు తిరిగి బుధవారం ప్రారంభమవనున్నాయి. సమావేశాలు ప్రారంభమవగానే ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు మొదలు పెట్టారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే మధ్యాహ్నం 12 గంటలకు సభలు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా నినాదాలు కొనసాగడంతో ఒక రోజంతా వాయిపడ్డాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలను నిర్వహించడం లేదని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ హౌస్‌లో సభలో విపక్షాల వ్యూహాన్ని నిర్ణయించేందుకు ఇండియా కూటమికి చెందిన పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశమయ్యారు. 'మణిపూర్ అంశాన్ని ఉభయ సభల్లో లేవనెత్తాలని కోరామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. మణిపూర్‌లో శాంతిభద్రతలతో పాటు దేశంలో నిరుద్యోగ సమస్య, ఉత్తర భారతంలో కాలుష్య పరిస్థితితో పాటు పలు అం శాలపై మాట్లాడతామన్నారు. మరోవైపు జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతి పక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను అభ్యర్థించాయి. కమిటీ తన పరిధిలోని కీలకమైన విషయాలను క్షుణ్ణంగా పరిశోధించి, చర్చించడానికి మరింత సమయాన్ని ఇవ్వాలని కోరాయి. కాగా ఈ పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ చట్టం (సవరణ) బిల్లుతో సహా పలు కీలక బిల్లులపై చర్చించనున్నారు. పార్లమెంట్ పరిశీలన కోసం ప్రభుత్వం మొత్తం 16 బిల్లులను లిస్టింగ్ చేసింది.

## పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.. కాంగ్రెస్‌పై ముప్పేట దాడి

న్యూఢిల్లీ : (సోమవారం) నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న విషయం తెలిసిందే. సమావేశాల ప్రారంభానికి ముందు విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముప్పేట దాడి చేశారు. ప్రజలు పదే పదే తిరస్కరించినవారు పార్లమెంటును, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కొందరు వ్యక్తులు చేతికింద మనుషులను పెట్టుకొని గూండాయిజం ద్వారా పార్లమెంటును నియంత్రించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారి చర్యలన్నింటినీ దేశ ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు వారిని మళ్లీ శిక్షిస్తారని అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరగాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన రెండు రోజుల తర్వాత ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు దాదాపు 80-90 సార్లు తిరస్కరించివారు పార్లమెంటులో చర్చలు జరగనివ్వడం లేదు. మన రాజ్యాంగంలో పార్లమెంటు, మన ఎంపీలు ఎంతో ముఖ్యం. పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎక్కువ మంది ఎంపీలు చర్చలకు సహకారం అందించాలి. పలు విశేషాలతో ఈ పార్లమెంట్ సమావేశాలు చాలా ప్రత్యేకమైనవి. రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరం ప్రారంభమవనుండడం అందులో ఒకటి" అని ప్రధాని మోదీ గుర్తుచేశారు. కాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లును ప్రవేశపెట్టవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇక ఈ సెషన్‌లో వక్ఫ్ సవరణ బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లులు చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే చట్టం సవరణ బిల్లులు లోక్‌సభలో ప్రవేశపెట్టే సూచనలు ఉన్నాయి.ద

# బీహార్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది: ప్రశాంత్ కిశోర్

మొదటి పేజి తరువాయి




బీహార్ ను అభివృద్ధి వైపు నడపాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒకవేళ బీహార్ ఒక దేశమైతే... జనాభా పరంగా ప్రపంచంలో 11వ అతిపెద్ద దేశమవుతుందని తెలిపారు. జనాభా పరంగా జపాన్ ను బిహార్ దాటేసిందని చెప్పారు. 2025లో బీహార్ లో జన్ సురాజ్ ప్రభుత్వం ఏర్పడితే... పాఠశాల విద్యకు తొలి ప్రాధాన్యతను ఇస్తామని ప్రశాంత్ కిశోర్ తెలిపారు. మద్యపాన నిషేధం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిపోయిందని చెప్పారు. ఉప ఎన్నికల్లో తమ పార్టీ పేలవమైన ప్రదర్శన కనబర్చినప్పటికీ... తమ పార్టీపై ఆశాజనకంగానే ఉన్నామని తెలిపారు. 2025లో జన్ సురాజ్ పక్కాగా గెలుస్తుందని చెప్పారు. 2029-30 నాటికి బీహార్ ను ఆదాయ రాష్ట్రంగా మార్చడం ఒక సవాలు అని అన్నారు. అంకితభావంతో పని చేస్తే ఏదైనా సాధ్యమేనని చెప్పారు.

# మహా రిజల్ట్స్ మీద జగన్ సైలెంట్

మొదటి పేజి తరువాయి



ఫలితాలు అన్నీ కాంగ్రెస్ కి అనుకూలంగా ఉంటాయని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితాలు చూస్తే బీజేపీకే మరోసారి పట్టం కట్టాయి. దాంతో రిజల్ట్ వచ్చిన వెంటనే జగన్ రియాక్ట్ అయ్యారు. ఈవీఎంల తీరు మీద అనుమానాలు వ్యక్తం చేశారు. ఇపుడు చూస్తే మహారాష్ట్రలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ల్యాండ్ స్లైడ్ విక్టరీ ఎన్డీయే కూటమికి దక్కింది. అక్కడ ఇండియా కూటమి సోదిలోకి రాకుండా పోయింది. మరి దేశమంతా రాజకీయంగా ప్రకంపనలు సృష్టించేలా మహా రాష్ట్ర ఎన్నికల ఫలితాలు వస్తే జగన్ నుంచి ఈసారి రియాక్షన్ రాలేదు. నిజానికి జగన్ ప్రతీ ఎన్నికకూ ప్రతీ రాజకీయ పరిణామానికి రియాక్ట్ అవుతారని కాదు కానీ హర్యానా ఫలితాల మీద ఆయన స్పందించి ఈ విధంగా మహారాష్ట్ర ఫలితాల మీద మాత్రం సైలెంట్ గా ఉండడం మీదనే చర్చ సాగుతోంది. నాడు ఎందుకు రియాక్ట్ అయ్యారు. నేడు ఎందుకు సైలెంట్ అయ్యారు అన్నదే అంతా అనుకుంటున్నది. అయితే దీని మీద కూడా ఎవరికి తోచిన తీరున వారు వ్యాఖ్యానిస్తున్నారు. నాడు కాంగ్రెస్ కి అనుకూలంగా జగన్ కామెంట్స్ చేసినా ఆ పార్టీ పెద్దల నుంచి ఎలాంటి పాజిటివ్ రియాక్షన్ రాలేదని అంటున్నారు పైగా బీజేపీకి యాంటీ అన్న ఫీలింగ్ ని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేశారు అని అంటున్నారు. దాంతోనే ఈసారి అంతకు మించి కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు ఈవీఎంల మీద డౌట్లు వ్యక్తం చేస్తున్నా జగన్ రియాక్ట్ కాలేదు అని అంటున్నారు. ఇక మరో విషయం ఏమిటి అంటే దేశంలో బీజేపీ బలం అంతకంతకు పెరుగుతోంది అన్న సత్యం కూడా అందరికీ అర్థం అవుతోంది. దాంతో బీజేపీకి ఈ సమయంలో ఎందుకు ఎదురెళ్ళడం అన్న ఆలోచన కూడా ఉండి ఉండవచ్చు అని అంటున్నారు. పైగా దేశంలో జరిగిన పరిణామాల మీద రియాక్ట్ కావాల్సినంత అవసరం కానీ అగత్యం కానీ లేదు అని భావించి ఉండొచ్చు అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే కాంగ్రెస్ కానీ ఇండియా కూటమి కానీ అనుకున్నంతగా గ్రాఫ్ పెంచుకోకజూ రేపూ పోవడం కూడా ఆ వైపుగా ఆలోచనలు చేయకపోవడానికి మరో కారణం అంటున్నారు. వీటిని పక్కన పెడితే ఏపీలో అధికార టీడీపీ కూటమికి ఈ రో కూడా అసలైన ఆల్టర్నేషన్ అంటే అది కచ్చితంగా వైసీపీయే అన్న భావన ఉంది. దానిని కాపాడుకుంటూ ఏపీ రాజకీయాల మీద ఫుల్ ఫోకస్ పెడితే ఫ్యూచర్ లో ఏది ఎలా జరిగితే అలా అన్నట్లుగానే వైసీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. అందుకే జాతీయ రాజకీయాల మీద రియాక్ట్ కానవసరం లేదని భావించే ఈ విధంగా సైలెంట్ అయ్యారు అని వ్యాఖ్యానిస్తున్నారు.

# రూ.100 కోట్లు ఇవ్వొద్దని అదానీకి లేఖ రాశాం...

మొదటి పేజి తరువాయి

అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. విమర్శల దృష్ట్యా ఈ విరాళం తిరస్కరించినట్లు వెల్లడించారు. అదానీ విషయమై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోందన్నారు. అమెరికాలో కేసు నమోదు కావడంతో ఈ చర్చ సాగుతోందన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం కూడా నిధులు సేకరించిందని ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు తమ ప్రభుత్వం టెండర్లను పిలిచి ప్రాజెక్టులు ఇస్తోందని వెల్లడించారు. దేశంలోని ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా.. ఇలా ఎవరికైనా తెలంగాణలోనూ వ్యాపారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. సీఎస్ఆర్ కింద మాత్రమే అదానీ గ్రూప్ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఈ రూ.100 కోట్లను సీఎం, మంత్రులకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లను స్వీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు లేఖ రాసినట్లు చెప్పారు.



**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చానన్న సీఎం :-**

లోక్ సభ స్పీకర్ కుమార్తె వివాహం కోసం తాను ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత తన ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలపై రేపు ఎంపీలతో చర్చిస్తామన్నారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి రేపు రాష్ట్ర సమస్యలను కేంద్రానికి వివరిస్తామన్నారు. కొంతమంది తాను 28సార్లు ఢిల్లీకి వచ్చినట్లు చెబుతున్నారని, కానీ వారిలా పైరవీలు చేయడానికో... బెయిల్ కోసమో తాను ఢిల్లీకి రావడం లేదన్నారు. కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవడం కోసం వస్తున్నామన్నారు. అవసరమనుకుంటే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వస్తానన్నారు.

## అల్పపీడనం, వాయుగుండం అంటే ఏమిటి? తుఫాన్లనీ ఒక్కచోటే ఎందుకు పుడుతున్నాయి?

మొదటి పేజి తరువాయి

ఎక్కువ గాలులుంటే అధిక పీడనం.. తక్కువ గాలులుంటే అల్పపీడనం

ఎక్కువగా గాలులు ఉండే ప్రాంతాన్ని అధిక పీడనం అంటారు నిపుణులు. అతి తక్కువ గాలులు ఉంటే దాన్ని అల్పపీడనంగా పరిగణిస్తారు. గాలుల కదలికలో మార్పులు జరగడం వల్లే ఈ రెండు పీడనాలు ఏర్పడతాయి. ఈ గాలిలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి వేడి గాలి, చల్లని గాలి. ఈ గాలులు భూమ్మీద, సముద్రాల మీద వ్యాపించి ఉంటాయి. వేడిగాలి తేలికగా ఉండి పైకి చేరుతుంది. చల్లగాలి నీటి తేమ కారణంగా భూ ఉపరితలంపై ఉంటుంది. సముద్ర ఉపరితలం వేడెక్కడం వల్ల చల్లగాలిలోని తేమ ఆవిరై.. గాలులు వేడెక్కి..తేలికగా మారి పైకి చేరుతాయి. గాల్లో ఉండే నీటి ఆవిరి కూడా పైకి చేరి ఘనీభవించి మంచు స్ఫటికాలుగా మారుతుంది. దీన్నే అల్పపీడనం అంటారు. అంటే గాలులు తక్కువ ఉన్న ప్రదేశమని అర్థం. ఈ క్రమంలో చుట్టూ ఉన్న గాలులు అల్పపీడనం వైపు వీస్తాయి. ఆ వీచే గాలులతో పాటు మేఘాలు కూడా పయనించి చల్లబడి వర్షాలు కురుస్తాయి.

అల్పపీడనం తీవ్రమైతే వాయుగుండం

ఆ గాలుల మొత్తం ఇంకా ఎక్కువగా ఉంటే.. అల్పపీడనం ఉన్న చోట గాలులన్నీ కలిసి ఒక వలయాకారంలో తిరుగుతూ ఉంటాయి. పైన ఉన్న మేఘాల నుంచి వర్షాలు కురుస్తాయి. మొత్తంగా అల్పపీడనం మరింత తీవ్రమైతే వాయుగుండంగా మారుతుంది. అది మరింత బలపడితే తుఫాన్‌గా వృద్ధి చెందుతుంది.

నీటి ఆవిరిని తుఫాన్లు సంగ్రహిస్తాయి :- సముద్రంలో వేడెక్కిన నీటి ఆవిరిని తుఫాన్లు సంగ్రహిస్తాయి. సముద్రంలో ఏర్పడే సుడుల వల్ల చల్లబడి.. దట్టమైన మేఘాలుగా ఏర్పడి తుఫాన్‌తో కలిసి ట్రావెల్ చేస్తాయి. సముద్రంలో సుడుల రూపంలో ఉండే తుఫాన్.. భూ వాతావరణంలోకి రావటాన్నే తీరాన్ని తాకటం అంటారు. తుఫాన్ భూ ఉపరితలాన్ని తాకగానే సుడులు రూపంలో ఉన్న మేఘాలు విచ్ఛిన్నమై భారీ వర్షాలు కురుస్తాయి. సుడులకు కారణమైన గాలులు తీరంపైకి గంటలకు 61 నుంచి 250 కిలోమీటర్ల కంటే వేగంగా ప్రయాణించగలవు.

తుఫాన్లు పుట్టేది అండమాన్ పరిసరాల్లో :--దక్షిణ భారతదేశంలోని తూర్పు తీరం వరుస తుఫాన్లతో తల్లడిల్లుతూ ఉంటుంది. అక్టోబర్ వచ్చిందంటే చాలు తీర ప్రాంతంలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతూ ఉంటారు. ఎంత పెద్ద వరద వచ్చి ముంచేస్తుందోనని భయపడుతూ ఉంటారు. ఇక ఏటా అక్టోబర్, డిసెంబర్ మధ్య చెన్నై నగరం కష్టాలు చెప్పనలవి కావు. తమిళనాడుని ఆనుకుని ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూస్తూనే ఉంటాం.. ఇక ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, బంగ్లాదేశ్ వరకు అట్టుడికించే తుఫాన్లు పుట్టేది తమిళనాడు సమీపంలోని అండమాన్ పరిసరాల్లోనే.. అందుకు కారణం అక్కడి వాతావరణంలో ఉన్న పరిస్థితులే కారణమంటున్నారు వాతావరణ శాఖ నిపుణులు. నైరుతి రుతుపవనాల నిష్క్రమణతో దేశంలో కొనసాగే ఇంట్రా ట్రోపికల్ కన్వర్జెన్సీ జోన్ దక్షిణాది వైపు వచ్చేస్తుంది. దీంతో బంగాళాఖాతంలోని ఉత్తర ప్రాంతంలో వాతావరణం పొడిగా మారుతుంది. దీనికి తోడు ఈశాన్య రుతుపవనాలు బంగాళాఖాతం మీదుగా పయనించేటప్పుడు ఉత్తర ప్రాంతంలో జలాలు చల్లగా మారుతాయి.

## పార్లమెంట్ లో పోలవరం చర్చకు టీడీపీ వైసీపీ సై !

మొదటి పేజి తరువాయి



మూడు శాతం మాత్రమే జరిగాయని అంటున్నారు. దాంతో ఎవరి హయాంలో ఎంతెంత నిర్మాణం సాగింది. కారణాలు ఏమిటి అన్న దాని మీద పార్లమెంట్ లో చర్చ సాగాలని ఆయన కోరుకుంటున్నారు అని తెలుస్తోంది. దాంతో పాటు పెండింగులో ఉన్న విభజన హామీల మీద చర్చకు టీడీపీ ఎంపీలు సిద్ధపడుతున్నారు. ఇక వైసీపీకి సంబంధించి లోక్ సభలో ఆ పార్టీ నేత అయిన మిథున్ రెడ్డి తాము కూడా పోలవరం మీద చర్చను పార్లమెంట్ లో లేవనెత్తుతామని అంటున్నారు. అయిఎత పోలవరం ఎత్తు తగ్గింపు అన్న దాని మీద ఎన్నో అనుమానాలు ప్రజలలో ఉన్నాయని అందువల్ల దాని మీద కేంద్రం సరైన వివరణ ఇవ్వడం కోసం చర్చిస్తామని చెబుతున్నారు. ఎత్తు తగ్గిస్తే పోలవరం ప్రాజెక్టు బహుళార్థక సాధక ప్రాజెక్టు గా ఉండదని దాని వల్ల ఎక్కువగా ఉపయోగం ఉండదని ఆయన అంటున్నారు. అంటే పోలవరం ఎత్తు తగ్గింపు అన్న దాని మీద టీడీపీ కూటమిని ఇరకాటంలో పెట్టడానికి వైసీపీ ఈ చర్చను కోరుకుంటోందా అన్నది అంతా ఆలోచిస్తున్నారు. అలాగే టీడీపీ పోలవరం మీద చర్చ అంతా వైసీపీ అయిదేళ్ళ ఏలుబడిలో ఏ ఒక్క పనీ చేయకుండా సర్వనాశనం చేశారు అని చెప్పడానికేనా అన్నది కూడా చర్చిస్తున్నారు. అయితే అలా కాకుండా రెండు పార్టీలు కలసి కేంద్రాన్ని పోలవరం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అని నిగ్గదీయాలని జనాలు కోరుతున్నారు. అంతే కాదు పోలవరం ఎత్తు తగ్గించకుండా పాత డిజైన్ ప్రకారమే నిర్మించాలని కూడా కోరుతున్నారు. ఇక ఏపీకి విభజన హామీలు ఎన్నో ఇచ్చినా ఆచరణకు ఏ ఒక్కటీ నోచుకోలేదు, అందువల్ల వాటి మీద ఏపీకి చెందిన లోక్ సభ రాజ్యసభ సభ్యులు 36 మంది పట్టు బట్టాలని కోరుతున్నారు. అంతే తప్ప తమ రాజకీయాల కోసం పార్లమెంట్ లో చర్చను కోరితే ఏపీ ప్రయోజనాలకే చివరికి విఘాతం కలుగుతుందని అంటున్నారు.

## జైలుకెళ్తే సీఎం కావొచ్చని కేటీఆర్ భావిస్తున్నారు.. కానీ ఆ ఛాన్స్ కవిత కొట్టేశారు: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం అదానీ సంకలో దూరిందని విమర్శించారు. కానీ ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అదానీకి పలు ప్రాజెక్టులు కట్టబెట్టారని వివరించారు. వాటిపై విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. 'నేను మొన్న ఓ పేపర్లో చూశాను... జైలుకు వెళ్లి వారంతా (సీఎం) అయ్యారని భావిస్తున్నాడు. ఆ లెక్కన మొదట వారి (కేటీఆర్) చెల్లెలు జైలుకు వెళ్లారు. అలా కూడా కేటీఆర్‌కు అవకాశం రాదు. అలాంటి అవకాశం ఏదైనా ఉంటే ఇప్పటికే ఆ ఛాన్స్ ఆయన చెల్లెలు కొట్టేసింది. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఆ ఫ్యామిలీలో పోటీని తట్టుకోలేక మాపై ఏడుపు' అని సీఎం మండిపడ్డారు. కేటీఆర్అమెరికాలో చదువుకున్నాడు... పదేళ్లు మంత్రిగా పని చేశాడు... కాస్త ఆలోచించి మాట్లాడాలని సూచించారు. మహారాష్ట్రలో గొప్ప విజయం సాధించామని బీజేపీ చెబుతోందని, కానీ రెండు లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తించాలన్నారు. కర్ణాటకలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు, బెంగాల్‌లో ఆరు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఎక్కడా గెలవలేదన్నారు. మహారాష్ట్రలో మీ ప్రభుత్వం మరోసారి నెగ్గింది... ఝూర?ండ్‌లో తమ ప్రభుత్వం మరోసారి నెగ్గింది... ఇందులో బీజేపీ సంబరాలు చేసుకోవడానికి ఏముందని ప్రశ్నించారు.

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు.. ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్

మొదటి పేజి తరువాయి




లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ భూతు అధ్యక్షులుగా పానుగంటి రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నిక



(నవంబర్ 25 జనం రిపోర్టర్): సోమవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది నిర్వహించడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా రామరాజు నేత పాల్గొని మాట్లాడుతూ కన్నాయిగూడెం బుట్టాయిగూడెం గ్రామ భూతు అధ్యక్షులను ఏకగ్రీవంగా పానుగంటి రామ్మూర్తి కావేరి సుమన్ కావేరి నాగేశ్వరవు లను బీజేపీ భూతు అధ్యక్షులుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ సమావేశం ను ఉద్దేశించి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యాంగా పని చెయ్యాలని అన్నారు ఈ సమావేశం లో బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు పానుగంటి సంగీత బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య బీజేవైఎం అధ్యక్షులు జనగాం ఆనంద్ ప్రధాన కార్యదర్శి కావేరి ఆనంద్ షోషల్ మీడియా కన్వీనర్ కావేరి కావేరి రాఖేష్ జనగాం సమ్మయ్య జనగాం లక్ష్మి జనగాం వెంకటయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లోక మంథన్ 2024 లో అమరచింత చేనేత మగ్గం ప్రదర్శన




అమరచింత వనపర్తి**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** భారతదేశంలో సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శన కార్యక్రమంలో లోక మంథన్ భాగ్యనగర్ 2024 దేశంలోని సాంస్కృతిక కలలు చేతి వృత్తి ప్రాముఖ్యత కలిగిన లోక మంథన్ కార్యక్రమంలో 12 దేశాల అధినేతలు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కళాకారులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఉద్దేశంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ లోక మంథన్ కార్యక్రమంలో అమరచింత వనపర్తి జిల్లా చేనేత పద్మశాలి సంఘ కుల పెద్దలు దేవరకొండ లచ్చన్న మహంకాళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల మగ్గాన్ని ఈ లోక మంథన్ కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ చేనేత మగ్గం ప్రాముఖ్యతను ప్రాధాన్యతను వివిధ ప్రముఖులకు వివరించారు. చేనేత కార్మికుల కలను, కష్టాన్ని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ చేనేత కార్మికులు తిరుమల రఘు, జెన్ను నారాయణ సాయికుమార్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అనుచరుల భూకబ్జాపై కృష్ణ మండల తహసిల్దార్ కు ఫిర్యాదు



అమరచింత (మక్తల్) **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అనుచరులు 38 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసుకున్నారని కృష్ణ మండల తహసీల్దార్ దయాకర్ రెడ్డికి జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు సోమవారం ఫిర్యాదు చేశారు. జ్యోతిరావు పూలే. కృష్ణ మండలం ముడుమాల్ దొడ్డి సర్వేనెంబర్ 68 లో గత మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 2014లో ఉమ్మడి మాగనూరు మండలం అసైన్మెంట్ కమిటీలో సభ్యులుగా చేర్పించారని ఆరోపించారు. జ్యోతి రావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ మక్తల్ గ్రామానికి చెందిన వారికి 2014లో అసైన్మెంట్ కమిటీలో మాగనూరు మండలం తహసిల్దార్ ఆఫీస్ లో అప్పటి జడ్పిటిసి ఎల్ల లింగమ్మ అప్పటి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఆనాటి తహసిల్దార్ ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీ సమావేశం జరిగినది. మక్తల్ ప్రాంతాన్ని చెందినవారు ఆనాటి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అనుచరులుగా ఉన్న కుటుంబ సభ్యులకు సర్వేనెంబర్ 68లో 38 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వడం జరిగినది. కబ్జాలో లేకుండా దొంగ పాసుబుక్కులతో రైతుబంధు పీఎం కిసాన్ అందాజ 30లక్షల రూపాయలు పట్టాదారులు లబ్ధి పొందారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని, ప్రభుత్వ డబ్బును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జ్యోతి రావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, క్రిష్ణ మండలం కన్వీనర్ కిరణ్ కుమార్ గౌడ్, వెంకటేష్ శ్రీనివాస్, ఆంజనేయులు కమిటీలు పాల్గొన్నారు.

## నాసిరకంగా బీటీ రోడ్డు మరమ్మత్తు పనులు: సిపిఐ




అమరచింత వనపర్తి **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని కొంకన్ వాని పల్లి గ్రామం వరకు బీటి రోడ్డు మరమ్మతు పనులను నాసిరకంగా చేస్తున్నారని కొంకనివానిపల్లి సిపిఐ గ్రామ నాయకులు ఆరోపించారు. సోమవారం బీటీ రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్న స్థలంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ సిపిఐ గ్రామ నాయకులు ఆటో అంజి, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు మరమ్మతు పనులను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 9 లక్షల రూపాయలతో చేపట్టే ఈ మరమ్మతు పనులు కాంట్రాక్టర్ పూర్తిగా నాసిరకంగా చేస్తున్నారని ఆరోపించారు. మరమ్మతు చేసిన వెంటనే వాహనాలు వాటిపై తిరిగిన ఒక్క రోజుకే పూర్తిగా ధ్వంసం అయిందని ఆరోపించారు. కంకర రాళ్లు తేలిపోయాయని వెంటనే కాంట్రాక్టర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లి వెంకటేష్ రాములు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హాట్స్ మల్లీ గారి సహకారంతో యాచకులకు చీరలు పంపిణీ



పొదిలి**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం కార్యక్రమంలో భాగంగా మిగిలిన భోజనాన్ని మరియు మీరు వాడని బట్టలని సేకరించి పేదలకు మరియు యాచకులకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు విష్ణు స్టూడియో, హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు మల్లి గారు చీరలను మాకు అందివ్వడం జరిగింది ఈ చీరలను సోమవారం శివాలయంలో తిరుగుతున్న యాచకులకు పంపిణీ చేయడం జరిగింది విచ్ చీరలు అందుకున్న యాచకుల తరఫున విష్ణు స్టూడియో మల్లిగారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎవరైనా పాత బట్టలు ఉంటే పడి వేయకుండా 8500009928 నంబరుకు అందివ్వమని ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహారావు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, రాధా తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్ అంగన్వాడీటీచర్స్ పై ఉన్నప్పుడు భోదించడానికి శ్వాశత బిల్డింగ్స్ అవసరం లేదా

### డా జాడి రామరాజు నేత

ఏటూరునాగారం **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** నవంబర్ 25 సోమవారం రోజున కన్నాయిగూడెం మండల కేంద్రంలోనే బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శికుమ్మరి సత్యం ఆధ్వర్యంలో బీజేపీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి హాజరైనడా జాడి రామరాజు నేత మాట్లాడుతూ సోషల్ మీడియా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి పారుదల మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి గా అంగన్వాడీ వాడి టీచర్స్ దేశ భవిష్యత్ ఉన్నదని చెప్పడం చాలా బాగున్నది కానీ భోదించాడానికి అంగన్వాడీ బిల్డింగ్ లు ఆదివాసీ దళిత బహుజన



ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయా అని అన్నారు ఇప్పటికైనా మాటలు చెప్పడం కాదు కానీ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి గా ములుగు నియోజకవర్గం కు 750 అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు చెయ్యండి



పంచాయతీ రాజ్ మంత్రి గా పంచాయతీ లలో భవనం లు ఉన్నాయ లెవా అనేది తెలుసు కొని భవనాలు నిర్మించలని గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా రోడ్లు డ్రైనేజి లేని దగ్గర రోడ్లు డ్రైనేజిల కోసం 1000 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికితొడపాడండి నీటి పారుదల శాఖ మంత్రి గా ఆదివాసీ దళిత బహుజన వర్గాల పల్లెలో వేసవి వస్తే తాగునూరు సాగు నీరు నీళ్లు లేక ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు అవస్థలుపడుతున్నారు కాబట్టి దేవదుల లిఫ్ట్ విరిగేషన్ నుండి నీళ్లను ములుగు కు తరలించిన మీరు కన్నాయిగూడెం ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కొత్తగూడ గంగారాం వాజేడు వెంకటాపూర్ చెరువులలో నీళ్లు ఉండే విదంగా చూడాలనీ అడ్వాటేజింగ్ షోషల్ మీడియా మంత్రిగా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకుంటే ప్రజలు నమ్ముతారు కానీ మాట్లాడిన ప్రతి మాట అబ్దం మే అవుతే ఎట్లా అన్నారు ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత ల అభివృద్ధి కోసం బస్సు డిపో కు నిధులు 10 కోట్ల రూపాయలు కేటాయించండి అంగన్వాడీ బిల్డింగ్ల నిర్మాణం కోసం 300 వందల కోట్లు కేటాయించండి గ్రామాలలో పైపు లైన్స్ వాటర్ ట్యాంక్ ల కోసం 400వందల కోట్ల నిధులు మంజూరు చెయ్యండి గ్రామీణ అభివృద్ధి కానీ అంతర్గత రోడ్లు డ్రైనేజిలగురించి 400కోట్ల నిధులు మొదటి విడతగా మంజూరు చేసి అభివృద్ధిచెయ్యాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు పానుగంటి రామ్మూర్తి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క మహిళా మోర్చా అధ్యక్షురాలు పానుగంటి సంగీత దళిత మోర్చా అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య బీజేవైఎం అధ్యక్షులు జనగాం ఆనంద్ ప్రధాన కార్యదర్శి కావేరి ఆనంద్ జనగాం సత్యం కావేరి సుమన్ కావేరి రాఖేష్ జనగాం లక్ష్మి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రకాశం జిల్లా దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయండి అమీర్ హంజా

పొదిలి **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** ఈరోజు ఒంగోలులోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ. తమిమ్ అన్సరియా గారిని కలిసిప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సాధారణ ప్రజలతో పాటు దివ్యాంగులు అర్జీలు ఇవ్వటానికి వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రతి నెలలో ఏదో ఒక రోజు దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలని కోరిన మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్. అమీర్ హంజా

**వివరాలలోకి వెళితే..**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి పత్రాలు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. అయితే సాధారణ ప్రజలు ఎలాగోలా సుదూర ప్రాంతాల నుండి వచ్చి అర్జీలు ఇస్తుంటారు కానీ నడవలేక, వినపడక, కనపడని దివ్యాంగులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీలు ఇవ్వటానికి వచ్చినప్పుడు సాధారణ ప్రజలతో పాటు వారు కూడా కొంత ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కనున్న బాపట్ల జిల్లాలో ఈ విధమైన ఇబ్బందులను గుర్తించి గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ గారు



దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నెలలో 3 వ శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

అలాగే తమరు కూడా ప్రతి నెలలో ఏదో ఒక రోజు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లాలోని దివ్యాంగులందరూ కోరుకుంటున్నారు. అలాగే మరొక ముఖ్య విషయం ఏమిటంటే.. ప్రకాశం జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి ఇటీవల కాలంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో చాలామంది దివ్యాంగులు అర్జీలు ఇచ్చి ఉన్నారు అవి ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ వారికి పరిష్కారం కోసం పంపి ఉన్నారు. కానీ అర్జీలు ఇచ్చిన దివ్యాంగుల సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించామని వారి ఫోనుకు మెసేజ్ రావడం జరుగుతుంది. సమస్య పరిష్కరించకుండానే పరిష్కారం చేశామని మెసేజ్ రావటంతో మరల పదేపదే దివ్యాంగులు ఎంతో కష్టపడి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీలు ఇవ్వడం జరుగుతుంది. దివ్యాంగుల సంక్షేమ శాఖ నిర్లక్ష్య పూరితమైన విధానాలతో దివ్యాంగులు తీవ్రంగా నష్టపోతున్నారు. తమరు గనుక గత 3 నెలలుగా దివ్యాంగులు ఇచ్చిన అర్జీలు ఒకసారి పరిశీలించి ఇచ్చిన వారిని విచారిస్తే మీకు దివ్యాంగులకు జరిగిన ఇబ్బందులు పూర్తిగా తెలుస్తాయని కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, రాజా తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.


# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

### గ్రామాలలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలి...

### రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్...



రామగుండం**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** రామగుండం:నవంబర్ 25. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ చేతన తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో





వెంటనే స్పందించి, విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అని అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు, ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల సంబందించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. గ్రామాలలో, ప్రధాన కూడాళ్ళ వద్ద విజబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి, గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది, అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కు 12 అర్జీలు నమోదు

రేపల్లె **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదుల వివరములు వివరాలను ఆర్డిఓ తెలియజేశారు1. రేపల్లె మండలం 15వ వార్డు గ్రామ కాపరుస్తులైన పిల్లి జీవన్ ప్రతాప్ కుమార్ అనువారు వారి కుటుంబీకులకు మంజూరు కాబడిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను రద్దు పరచవలసినదిగా కోరుతూ ఒక అర్జీ %×%2. నగరం మండలం అల్లపరు గ్రామం కు చెందిన నందివెలుగు కోటేశ్వర శర్మ అను వారి భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. చెరుకుపల్లి మండలం రాంబట్లపాలెం గ్రామం అక్కల శ్రీనివాసరెడ్డి అన్నవారు తన ఇంటి స్థలమును సర్వే చేసి సర్వే సర్టిఫికేట్ ఇప్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. చెరుకుపల్లి మండలం రాంబట్లపాలెం గ్రామమునకు చెందిన అల్లపర్తి రమణారావు అనువారు వారి ఇంటి స్థలం ఆక్రమణకు గురికాబడిందని సదర ఆక్రమణలు తొలగించి సదరు ఆక్రమణలందుగల కరెంటు మీటర్ ను కూడా తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామమునకుచెందిన డబ్బకూటి వెంకట బొట్లు అనువారు తన పొలమును ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 6. చల్లపల్లి గ్రామమునకు చెందిన అల్లూరి రాజు అనువారు భట్టిప్రోలు మండలం నందు ఇసుక అక్రమ రవాణాలను అరికట్టవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 7. రేపల్లె మండలం చోడయపాలెం గ్రామమునకు చెందిన వ ర్రె రాజకుమారి అనువారు వారి ఫలమును ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 8. రేపల్లె మండలం పెనుమూడి గ్రామమునకు చెందిన ఉప్పర్ల ఆదిశేషు అనువారు వారికి గల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 9. అమర్తలూరు మండలం



కూచిపూడి గ్రామమునకు చెందిన ఆరాధ్యుల సరోజినీ అనువారు కూచిపూడి గ్రామం నందు గల వారి భూములను ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 10. భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామ కాపరస్తులైన నర్రా వెంకటేశ్వరరావు అను వారు వారికి గల భూముల యందు సివిల్ వివాదము ఉన్నదని కావున సదరు భూములను ఆన్లైన్ చేయవద్దని దాఖలు పరిచిన ఒక అర్జీ 11. కొల్లూరు మండల గ్రామం నందు డ్వాక్రా నందు వి ఏ ఓ గా పనిచేయుచున్న మహిళకు బదులు వారి భర్తలు పనిచేయుచున్నారని కావున సదరు సమస్యపై పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 12. రేపల్లె మండలం రేపల్లె పట్టణమునకు చెందిన పట్టణ ఆదర్శ వేదిక రేపల్లెలో వారు పెనుమూడి గ్రామము నుండి మోర్ తోట వరకు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవలసినది గా కోరుతూ ఒక అర్జీ మొత్తం 12 అర్జీలు వఛాయని ఆర్ డి ఓ రామలక్ష్మి తెలియజేశారు ఈ అర్జీలను ఆయా శాఖలకు పంపి త్వరగా తిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు

## జెండర్ ఆధారిత హింసను వ్యతిరేకించాలి




రేపల్లె **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** నిజాంపట్నం మండలం కేంద్రంలో స్త్రీ శక్తి భవనము లో సోమవారం జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం మరియు "హింసకు వ్యతిరేకంగా కలసి కట్టుగా ఒకే స్వరం" లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిజాంపట్నంలో నిర్వహించడం జరిగింది. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీమతి నర్రా నాగలక్ష్మి పాల్గొన్నారు. ఇందులో ఏ పీ ఎం డి మస్తాన్ , సీసీ లు శేషగిరి రావు , గాంధీ , శేషావతరం , ఆనంద్ , నాగలక్ష్మి , మండల వి ఎ ఓ లు మరియు మండల సమైక్య ఓ వీ లు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో స్టీల్ రైలింగ్ ఏర్పాటు...



**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** కార్తీక మాసం సందర్భంగా మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రావూరుపేట శివారులో వేంచేసి ఉన్న కనక నాగవరపమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టు చుట్టూ స్టీల్ రైలింగ్ ఏర్పాటు చేయడం జరిగినది అన్ని తెలిపారు. ఈ కార్యక్రమానికి బండ్ల బాపయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు చే ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేయించిన పిదప నిర్మాణ దాతలు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం పెద్దలు, పాత కమిటీ వారిచే పూజా కార్యక్రమములు జరిపిన



పిదప మొక్కులు చెల్లించుకోవడం జరిగింది అన్ని తెలిపారు. స్టీల్ రైలింగ్ ఏర్పాటు చేసినటువంటి దాతలు. పింజల పరమేశ్వర రావు రావూరిపేట...50,000/-, వేళ్ళ వెంకట శివరామకృష్ణ ప్రసాద్ ధర్మపత్ని షీలా రాణి, 25,000/- ఆమంచి వెంకటస్వామి ధర్మపత్ని వెంకటేశ్వరమ్మ పందిళ్ళపల్లి 7500/-, పిచ్చుక మహా లక్ష్మయ్య ధర్మపత్ని రాజరాజేశ్వరి పెద్దాపురం.. 5,000/- మొత్తం వేరిసి 82,500 దాతల సహకారంతో స్టీలు రైలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఏ. భానుమూర్తి, మాజీ ధర్మకర్త బండ్ల బాబు, ఆలయ కార్య నిర్వహణ అధికారి పోతిని శ్రీనివాసరావు, జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్జి, కార్యదర్శి యరాసు అరుణబాబు, ఆలయ సిద్ధాంతి దోగుపర్తి కోట సుబ్బారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ బుసం శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు చల్లా విజయ్, నాసిక జగన్, యారాసు గణపతి , యారాసు రవీంద్రబాబు,దేవన శివకుమార్, దేవన గంగాధర్, పిచ్చుక భార్గవ్ రాం,గుత్తి బాలసుబ్రమణ్యం ,నాసిక జగన్ ,కర్ణ కుమార్ స్వామి స్వామి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ చేసిన ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు




రేపల్లె **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** స్థానిక శ్రీ ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ సీ సీ - ఎన్ ఎస్ ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, కళాశాలలో సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు న్యూ అభ్యుదయ సేవా సంఘం లో గల అనా దుధ విద్యార్థులకు నిత్యావసర వస్తువైన బియ్యంను వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ సీ రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం కల్గి ఉండి సమాజ శ్రేయస్సు కు పాటుపడే విధంగా విద్యార్థులు దాతలుగా, వితరణ శీలులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతీ విద్యార్థి తమ వంతు సహాయంగా కొంత బియ్యాన్ని దానం చేయటం అభినందించదగ్గ విషయమని అనాధ శరణాలయ సంస్థ నిర్వాహకులు శ్రీ నాయుడు బాబు రావు గారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎన్ సీ సీ కేర్ టేకర్ కాసుల బాలగురవయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగామ్ అధికారి డాక్టర్ ఎమ్ దాసు, అధ్యాపకులు డాక్టర్ వి వి రవీంద్ర, ఎమ్ భీమయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## తహసిల్దార్ కు వామపక్ష నాయకుల మధ్య వాగ్వాదం



నార్పల**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ అరుణకుమారికి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేస్తున్న సందర్భంగా తాసిల్దార్ కు వామపక్ష సిపిఐ నాయకులకు మధ్య సోమవారం వాగ్వాదం చోటు చేసుకుంది. గతంలో మండల సర్వసభ్య సమావేశం లో కూడా తాసిల్దార్ అరుణకుమారికి సిపిఐ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసమూర్తి సిపిఐ నాయకులకు సర్ది చెప్పి వినతి పత్రం తీసుకొని పంపించారు. గత సర్వసభ్య సమావేశం సందర్భంగా తాసిల్దార్ అరుణకుమారికి జగనన్న కాలనీలో అక్రమాలపై విచారణ చేయాలని వినతిపత్రం అందిస్తున్న సమయంలో కూడా తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సమావేశంలో సిపిఐ నాయకుల నుండి వినతిపత్రం తీసుకోకుండా సర్వసభ్య సమావేశం మధ్యలోనే తాసిల్దార్ బయటకు వచ్చేసారు. కూతలేరు బ్రిడ్జి, గాంధీ కూడలి, బాలుర ఉన్నత పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నియంత్రించాలని తాసిల్దార్ అరుణకుమారికి వినతి పత్రం అందజేస్తున్నప్పుడు తమపై తాసిల్దార్ అసహనం వ్యక్తం చేస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కు ప్రజా సమస్యల్ని విన్నవించడం తమ బాధ్యత అని గంగాధర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పనిచేస్తున్న తమపై తహసిల్దార్ అసహనం తో కూడిన ఆగ్రహం వ్యక్తం చేయడం ఏమిటని గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చేపల రామాంజి, నాగరాజు, రామాంజి, శీనా, తిమ్మిరి తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చలేమన్న భయంతో యువకుడు ఆత్మహత్య



రేపల్లె **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** రేపల్లె మండలము కైతేపల్లి గ్రామానికి చెందిన మేరుగ రవిబాబు తండ్రి రమేష్ వయస్సు 24 సంవత్సరములు అను అతనికి నాలుగు ర్సంవత్సరముల క్రితము పెటేరు గ్రామానికి చెందిన షారూన్ తో వివాహము అయినట్లు వారికి ఒక మగ పిల్లవాడు సంతానము అయినట్లు, రవిబాబు ఇళ్ళు కట్టడము కోసము అప్పులు చేసినట్లు, ఆ అప్పులు ఎలా తీర్చాలో అసలు తీర్చగల నో లేదో అన్న మనస్తాపం చెంది ది 23.11.24 వ తేదీన గడ్డి మందు తాగి తాగినట్లు రవిబాబు వైద్యశాలలో వాంగ్మూలం ఇచ్చారని సిఐ తెలియజేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుంటూరు లోని జి జి హెచ్ లో చికిత్స పొందుతూ ది 25.11.24 వ తేదీ తెల్లవారు ఝామున చనిపోయి నట్లు వైద్యశాల నుండి సమాచారం అందిందని మృతుడు ఇచ్చిన ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లిఖార్జున రావు తెలిపినారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ..

- క్రమశిక్షణ,మెరుగైన విద్య బోధన అందించడంలో సరస్వతి విద్యా మందిర్ పాఠశాలల యజమాన్యం ముందంజలో ఉంది అంటూ కొనియాడిన.మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్.
- పేద విద్యార్థినీ ,విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో మా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపిన, ట్రస్ట్ సెక్రటరీ, రవికుమార్ యాదవ్.







రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రతి సంవత్సరం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఆ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్, ఆధ్వర్యంలో చేపడతారన్న విషయం మనందరికీ తెలిసిందే, ఈ కార్యక్రమంలో భాగంగా చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ యాజమాన్యం చేతుల మీదుగా ఉచిత బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల కంటే ఈ సరస్వతి విద్యా మందిర్




పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చాలా ప్రతిభావంతులు పాఠశాల యజమాన్యం కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారు పై చదువులకు వెళ్లే విధంగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడానికి మెరుగైన విద్యా బోధన చేస్తున్నారని పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. ఇదేవిధంగా ఈ పాఠశాలకు భవిష్యత్తులో మా ట్రస్టు యొక్క పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేద విద్యార్థుల అభివృద్ధి మాధ్యమని తెలిపారు. విద్యార్థులంతా మంచి విద్యాబోధన అభ్యసించి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రజా సేవ చేసే రాజకీయ నాయకులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని రవి కుమార్ యాదవ్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నరేంద్ర ప్రసాద్, నవతారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్, రాజు శెట్టి, రామచందర్, వెంకటస్వామి రెడ్డి ,రమణయ్య, శ్రీనివాస్ యాదవ్, సీతారామరాజు , రాజేష్ సత్యనారాయణ రాజు,క్రాంతి, ప్రభాకర్,మొదలగు వారు పాల్గొన్నారు..

# పేదోడికి మళ్ళీ పట్టెడన్నం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** ఎంతో మంది పేదలు తినడానికి తిండి లేక పస్తులు పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయని, అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామనే సంతోషం తనకు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. సోమవారం నాడు నందిగామ పురపాలక రైతు బజార్ వద్ద ఉన్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సందర్శించి పేదలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. పేదోడికి మళ్లీ పట్టెడన్నం అందిస్తోందన్నారు. పేదలకు అన్నం పెట్టే ఈ మంచి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సౌమ్య పిలుపునిచ్చారు. తమ వంతుగా ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మిశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. జి.లక్ష్మీశ సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువచేసి పారదర్శకమైన సేవలు అందించి, జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని సూచిస్తూ కలెక్టర్కు శుభాకాంక్షలు తెలిపారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా)

## షారుక్ బాబు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



(కనిగిరి**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** కనిగిరి ఒంగోలు బస్టాండ్ నందు గల షాదీఖాన లో షేక్ హనీఫ్ కుమారుడు షేక్ షారుక్ బాబువివాహ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ వివాహవేడుకల్లో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వారికీ వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్,పెద్ద ఇస్మాయిల్, చిన్న ఖాసీంషా,షైక్ మాదర్ వలి, ఆదాంషా,అబ్బాస్,ఖాదర్ వలి,సిద్ధిక్, మహబూబ్ బాషా,కో-ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ ఒకటో తేదీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

రేపల్లె **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం డిసెంబర్ ఒకటో తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు సోమవారం మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆమె తెలియజేశారు

## నేర నియంత్రణలో సీసీ కెమెరాలు అత్యంత కీలకం



అమరచింత వనపర్తి **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు అత్యంత కీలకంగా పని చేస్తాయని అమరచింత ఎస్సై సురేష్ అన్నారు. సోమవారం అమరచింత మండలంలోని ఆర్ ఆర్ సెంటర్ పునరావాస కేంద్రంలో ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు ఉండడం వల్ల ఏదైనా జరిగిన సంఘటనను సీసీ కెమెరాల లోని రికార్డు అయిన ఫుటేజ్ ద్వారా వెంటనే చేదించవచ్చని సూచించారు. మండలంలోని నాగల్ కడుమూరు, పామిరెడ్డిపల్లి, మిట్ట నందిమల్ల, ధర్మ పురం గ్రామాలలో సీసీ కెమెరాలు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. మస్తీపురం గ్రామంలో అతి త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామ ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆర్ఆర్ సెంటర్ పునరావాస గ్రామ ప్రజలకు ఎస్ఐ తెలిపారు. తమ పునరావాస కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామ ప్రజలతో చర్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని గ్రామ పెద్దలు ఆశి రెడ్డి, లక్ష్మారెడ్డి ఎస్ఐకి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు అమరచింత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు సియం సహాయనిధి చెక్కులు పంపిణిచేసిన ఎమ్మెల్యే ఉగ్ర




(కనిగిరి**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** వివిధ రుగ్మాధులతో ఇబ్బందులు పడుతున్న నియోజకవర్గంలోని కొందరికి సోమవారం స్థానిక శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధుల చెక్కులను పంపిణిచేశారు.కమ్మనేతి దుర్గా ప్రసాద్ షేక్ కాలేషా,డేగా నాగేశ్వరరావు,షేక్ నాగూర్ వాలి,శనివరపు చిర్రయ్యా,పువ్వాడి శ్రీను,గురజాల అనంతయ్య,సయ్యద్ అక్బర్ బాషా షేక్ రియాద్, చీదరల విష్ణు ప్రియాంక లకు 11,09,948 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

### ఎమెల్సీ శంభీపూర్ రాజు ...

కుత్బుల్లాపూర్**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** దుండిగల్ గండిమైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని డి పోచంపల్లిలోని సురక్ష గ్రీన్ మెడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ శంభీపూర్ రాజు గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు వేణు గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీరాములు, ఉప అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సాంబశివ రావు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా..

### అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషి

### ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** అత్యంత కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తానని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఉదయం డా. జి.లక్ష్మీశ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్‌కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా అవకాశమిచ్చినందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు గతంలో కలెక్టర్లుగా పనిచేసిన వారి బాటలో నడుస్తూ, ప్రజాప్రతినిధుల సహకారంతో, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని విధాలా ప్రగతి దిశగా నడిపించేందుకు కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ప్రణాళికాయుతంగా పనిచేస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో జిల్లా ముందు వరుసలో నిలిచేలా కృషిచేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశకు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ప్రతినిధులు ఆర్‌వీ రోహిణీదేవి, జాహ్నవి, సూర్యారావు, జిల్లా సంఘ ప్రతినిధులు డి.శ్రీనివాస్, రామకృష్ణ, అప్పారావు, రవి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఏపీఆర్‌వో వీవీ ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.(డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# గడువులోగా అర్జీలను పరిష్కరించాల్సిందే..

### ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో క్షేత్రస్థాయి అధికారులతో నిరంతర సమన్వయం అవసరం

### పీజీఆర్‌ఎస్ కార్యక్రమానికి 71 అర్జీలు

### జిల్లాను నెం.1లో నిలిపేందుకు టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేయాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** సుపరిపాలనను ప్రజలకు మరింత చేరువచేసే ఉద్దేశంతో, ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్‌ఎస్)



కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. ఈ కార్యక్రమం ద్వారా అందే ప్రతి అర్జీని నిర్దిష్ట గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీ అందిన వెంటనే క్షుణ్నంగా పరిశీలించి, సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. పీజీఆర్‌ఎస్ అర్జీలతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, నైపుణ్యాభివృద్ధి తదితరాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్య పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు నిలిపేలా టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేసుకోవాలన్నారు. అర్జీల పరిష్కార ప్రక్రియ పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో మొత్తం 71 అర్జీలు రాగా.. వీటిలో రెవెన్యూకు సంబంధించిన అర్జీలు 24, పురపాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి 10, పంచాయతీరాజ్ 8, ఉపాధికల్పన 4, పోలీస్ 3, సహకార 3, మార్కెటింగ్ శాఖకు సంబంధించి 3 అర్జీలు వచ్చాయి. వైద్య ఆరోగ్యం, గృహ నిర్మాణం, కార్మిక, సర్వే అండ్ సెటిల్‌మెంట్ విభాగాలకు సంబంధించి రెండు చొప్పున అర్జీలు రాగా విద్యుత్, డీఆర్‌డీఏ, డ్వామా, అటవీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, గ్రామీణ నీటి సరఫరా, బ్యాంకింగ్ సేవలు, రహదారులు-భవనాల శాఖకు సంబంధించి ఒకటి చొప్పున అర్జీలు అందాయి. కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను ఆన్‌లైన్లో నమోదు ప్రక్రియతో పాటు హెల్ప్ డెస్క్‌లను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# సూర్యలంక తీరాన సేవా దీపాలు

### అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5 వేల మందికి అన్న ప్రసాద వితరణ...

### ఇది పరమశివుని సేవతో సమానం...

### అడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్ ...



**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** పవిత్ర కార్తీక మాసం చివరి సోమవారం రోజున సూర్యలంక తీరాన అటు భక్తి దీపాలకు, ఇటు సమాజ సేవ దివ్వెలు పోటీపడ్డాయి. అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేల మంది భక్తుల ఆకలి తీర్చాయి. సూర్యలంక సముద్ర తీరానికి సోమవారం వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. అన్నదానం మహాదానమనే సూక్తిని నిజం చేస్తూ అఖండ ఫౌండేషన్ భక్తుల సేవలో తరించింది. సుమారు 5 వేల మందికి అన్న ప్రసాదం అందించింది. కార్యక్రమానికి బాపట్ల అడిషనల్ ఎస్పీ టి. పి. విఠలేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు వడ్డించి మాట్లాడారు. సమాజ సేవలో అఖండ ఫౌండేషన్ ముందుండటం అభినందనీయమన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆహారమందించి వారి ఆకలి తీర్చటం పరమశివుని సేవతో సమానమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో తాను పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ ఫౌండేషన్ ద్వారా ఎప్పటికప్పుడు సేవలను విస్తృతం చేస్తున్నామన్నారు. ఇటు పేద విద్యార్థులు, అనాథలు తమ ఫౌండేషన్ రెండు కళ్ళు లాంటివారని చెప్పారు. ఆ దేవదేవుని దివ్య ఆశీస్సులతో నేడు సూర్యలంక తీరాన భక్తులకు అన్న వితరణ చేసే భాగ్యం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఫౌండేషన్ సెటిలర్ కళ్లం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూబీ అన్నదానం మహాభాగ్యం అని, ఇది తమ కలిగిన అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూబీ పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులకు అన్నప్రసాదాలు అందించడం ఎంతో సంతోషం దాయకమని, ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఉపాధ్యక్షులు మామిడి రమేష్, చేజర్ల సతీష్, పులిగడ్డ శ్యాంప్రసాద్, వంగపాటి నాగరాజు, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

### ఆర్యవైశ్య నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న

# ఆర్యవైశ్య సంఘం సభ్యులు



టి నరసాపురం**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం లో నీ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండం సత్యనారాయణ మూర్తి , మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పసుమర్తి రాము అన్నారు. కార్తీకమాసం సందర్భంగా అద్దంకి జగ్గారావు తోటలో జరిగిన కార్తీక వనఅన సమారాధన కార్యక్రమం విందుతో పాటు వినోదం, ఆటల పోటీలు,సన్మానాలతో ఘనంగా జరిగాయి.అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలు అయన ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా అద్దంకి గిరి కుమార్,కార్యదర్శిగా కొనకళ్ళ శ్రీను,కోశాధికారిగా వంటిపల్లి సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గిరి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా ఆర్యవైశ్య మహిళలు ఎప్పటి నుండో కలలు కంటున్న వాసవి క్లబ్ ను అతిత్వరలో ఏర్పాటు చేసి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చూస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎం సోమరాజు,కార్యదర్శి అద్దంకి రవి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాధంశెట్టి మల్లయ్య, అద్దంకి రామక్రిష్ణ,మండం ఆదిత్య లతో పాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి మరమ్మత్తులు పూర్తి చేయాలని

### ఆదేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




జీలుగుమిల్లి**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రం ప్రధాన కూడలిలో జాతీయ రహదారి మరమ్మతులకు అధికారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశం.




స్పందించిన అధికారులు వారం రోజుల్లో రోడ్డు మరమ్మతులు పూర్తి చేస్తాం అన్నారు. పాలచర్ల రోడ్డులో సగం నిర్మాణం లో ఆగిన సిసీ రోడ్డు కి మోక్షం. పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నుండి సంబంధిత అధికారులకు ఆదేశం. నియోజవర్గంలో గుంతలు లేని రోడ్లు, పేదవారికి ఇల్లు, ప్రతి గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చేయడమే నా ఆశయం. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి

# పెద్దపల్లి జిల్లా 4 మండలాల గాను 9 అంగన్వాడి కేంద్రాలకు కోటి 8 లక్షలు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు...



రామగుండం**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** రామగుండం:నవంబర్ 25. మంథని నియోజకవర్గంలోని పెద్దపెల్లి జిల్లా సంబంధించి మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల్లో 9 అంగన్వాడిలను గుర్తించి, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం కలెక్టర్, భవనాలను మంజూరు చేయడం జరిగింది, మంథని మండలంలోని బట్టుపల్లి గుంజపడుగు-2, సూరయ్య పల్లి-1, ముత్తారం మండలంలోని హరిపురం, లక్కారం గ్రామాలు.రామగిరి మండలంలోని సుందిళ్ల-1, నాగేపల్లి -3 గ్రామాలు.కమాన్ పూర్ మండలంలోని ములకలపల్లి, గుండారం -2, గ్రామాలు మంజూరైన ప్రతి అంగన్వాడి కేంద్రానికి 12 లక్షల రూపాయలను ఎన్ఆర్ఈజీఎస్, 15 ఫైనాన్స్, ఇతర నిధులనుండి పెద్దపల్లి కలెక్టర్ 9 అంగన్వాడీలకు కలిపి కోటి 8 లక్షలను మంజూరు చేయడం జరిగింది.మంథని, రామగిరి, ముత్తారం, కమాన్పూర్ మండలాల్లో మంజూరైన గ్రామాలు అంగన్వాడి కేంద్రాల భవనాలకు సంబంధించిన గ్రామాలలోనీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రేపల్లె **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో రైతు సేవా కేంద్రముల ద్వారా ధ్యానం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం ధాన్యాన్ని, తేమశాతం ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్‌డిఓ రామలక్ష్మి , ప్రభుత్వ అధికారు ఈలు మరియు రైస్ మిల్లుల సభ్యులు...

# అహుడా చైర్మన్ ను కలిసిన ఆకుల బాబు




నార్పల**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) అహుడా చైర్మన్ టి సి వరుణ్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సాలెహా, ఆర్ఎంపీ వైద్యులు ఇస్మాయిల్, ప్రదీప్ ఆచారి, జనసేన లోకేష్, వల్లం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పతి ఇంటి ముందు సతి నిరాహార దీక్ష..



పొన్నూరు **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** నీతో కాపురం చేయటం నాకు ఇష్టం లేదు అని భర్త.... మా అబ్బాయికి రెండో పెళ్లి చేస్తే అధిక కట్నం వస్తుందని అత్త, ఆడబిడ్డ గత ఆరు నెలల నుంచి మానసికంగా, శారీరకంగా హింసిస్తూ గత పది రోజుల క్రితం తన్ని తరిమేసి పుట్టింటికి పంపించారు. గత సోమవారం ఆ ఇంటి కోడలు అత్తవారింటికి రాగా ఇంటికి తాళం వేసి పరారైన ఘటన.. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆరెమండ గ్రామంలో చోటుచేసుకుంది... ... వివరాల్లో వెళితే గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆరెమండ గ్రామానికి చెందిన గరిగంటి మొగలా బాబుకు కట్టెంపూడి గ్రామానికి చెందిన గోపిశెట్టి,మౌళికకు రెండు సంవత్సరాల క్రితం వివాహమైంది. గత ఆరు నెలల నుంచి అధిక కట్నం తీసుకురా.. లేదా 10 లక్షలు ఇస్తాము విడాకులు తీసుకొని మీ ఇంటికి వెళ్ళు అని భర్త, అత్త, ఆడబిడ్డ లు నిత్యం శారీరకంగా మానసికంగా వేధించిన నేపథ్యంలో బాధితురాలు మౌళిక గత సోమవారం ఆరమండ గ్రామంలో



భర్త ఇంటి ముందు దీక్షకు పూనుకుంది. న్యాయం జరిగే వరకూ ఇక్కడే ఉంటానని లేదా ఆత్మహత్య చేసుకుంటానని తీవ్ర స్వరంతో బాధితురాలు మౌళిక మీడియాకు తెలిపారు. తన కూతురి కాపురం నిలబెట్టాలని తల్లి అరుణ మీడియా ముందు వాపోయారు. స్థానిక ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

# వ్యాయామం తోనే చక్కటి శారీరక సౌష్టవం



నార్పల**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** మండలంలోని బి. పప్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వ్యాయామ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. భారతీయ విద్యా పితామహుడు హ్యారి క్రోబక్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యాయామ ఉపాధ్యాయులు రామన్నను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు జూటూరు షరీఫ్ మాట్లాడుతూ.. వ్యాయామ విద్య ప్రాధాన్యతను వివరించారు. వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం, శారీరక సౌష్టవం సాధ్యమని తెలిపారు. ఉపాధ్యాయులు వెంకట నాయుడు, నాగరాజు, కొండారెడ్డి, రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "హింస లేని సమాజం కొరకు"



ఎటపాక,**(నవంబర్ 25 జనం రిపోర్టర్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో, నవంబర్ 25న హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ఎటపాక మండలం గుండాల కాలనీ లో జడ్పీ హై స్కూల్ నుండి అంబేద్కర్ సెంటర్



వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా ఎటపాక మండల కార్యదర్శి ఐ.పద్మావతి మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువైందని, వీటికి కారణమైన మద్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్ నివారించాలని, రోజురోజుకు మహిళలపై, పసి పిల్లలపై, విద్యార్థులపై లైంగిక వేదింపులు అత్యాచారాలు పెరిగి పోతున్నాయని, ఈ దాడులను అరికట్టాలని ఐ.పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ రమాదేవి, జ్యోతి మహిళా సంఘం నాయకులు సుమిత్ర, సావిత్రమ్మ, చిట్టెమ్మ విజయకుమారి, శాంతి, శారద, శ్రీదేవి, జయ, రాధ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు, 40 మంది మహిళలు పాల్గొన్నారు. కావాలి హింస లేని సమాజం అంటూ, మహిళలపై చిన్నారులపై దాడులను అరికట్టాలిఅంటూ, మద్యం అరికట్టాలి అంటూ డిమాండ్ చేశారు. వర్ధిల్లాలి ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి అని నినదించారు.

# కండక్టర్ రహీం సాహెబ్ కు సన్మానం



పొన్నూరు **(నవంబర్ 25 జనం రిపోర్టర్):** లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలో జరిగిన అనంతర కవితోత్సవంలో పొన్నూరు కు చెందిన ఆర్టీసీ కండక్టర్ కవి, గాయకుడు రహీమ్ సాహెబ్ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొని తన కవితా గానంతో సభికులను అలరింపజేశారు. తన స్వీయ కవిత"మానవా.... ఆలోచించు" అనే కవితా గానం చేశారు .ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తొలి జానపద అధ్యక్షుడు హరికృష్ణ గారు, లేపాక్షి ఫౌండేషన్ సభ్యులు వడ్డీ సుధాకర్ ,గంధం అశోక్ చిన్నారి సునీల్ కుమార్ ప్రముఖ కవయిత్రి ఉషారాణి కర్నూలుకు చెందిన భైరవ, విజయవాడకు చెందిన హనీఫ్, తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు టీవీ రెడ్డి , కవులు సాహితి వేత్తలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో హరికృష్ణ చేతులమీదుగా జ్ఞాపిక ,శాలువా, సర్టిఫికెట్ అందుకున్నారు.

## కోట వద్ద కార్తీక వన సమారాధన



మొగల్తూరు,(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): మొగల్తూరు కోట వద్ద జంపా వీరాస్వామి సుబ్బాయమ్మల తనయులు సోమవారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు సంవత్సరాలుగా ప్రతీ ఏటా కార్తీక వన సమారాధనను ఆకుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారు. సుమారు వెయ్యి మంది పాల్గొన్న ఈసమారాధనలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ సర్పంచ్ కలిదిండి స్వర్ణ కుమార్ బాబులతో పాటు నియోజకవర్గ కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి నాగరాజు, పులపర్తి నానాజీ, పులపర్తి శ్రీను, దూసన పూడి కోటి, సూదాబత్తుల సూరిబాబు, బొల్లా చంటి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరు తాసిల్దార్ కార్యాలయంలో భూ సమస్య పరిష్కార వేదిక ప్రారంభించిన ఆర్డిఓ రమణ







కుక్కునూరు(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలపై ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కారవేదికను ఆర్డిఓ ఎం. వి. రమణ ప్రారంభించారు. మిగులుభూములు,పోలవరం నిర్వాసితులకు ఇవ్వాల్సిన "ఆర్ అండ్ ఆర్" ప్యాకేజీ, ముంపు గ్రామాల్లో ఉన్న సమస్యలపై నాయకులు రాయి రవీందర్,ముప్పాల శివయ్య వివరించారు. ఏ,బి,సి,డీ బ్లాక్ ల ప్రకారం చేసిన సర్వే తప్పులతడకగా ఉందని,2022 వరదల్లో ముంపుకు గురవుతున్న గ్రామాలను 41.15కాంటూరులో చేర్చి పరిహారం ఇవ్వాలని ఆర్డీవో ను కోరారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలనుంచి వచ్చిన 80ధరఖాస్తులలో ఎక్కువగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పైనే వచ్చాయని తహశీల్ధార్ రమేశ్ బాబు తెలిపారు

## మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించిన ఎమ్మెల్యే



హసన్ పర్తి మండలం (**నవంబర్ 25 జనం రిపోర్టర్**): హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తల్లి పింగిలి సౌదామని మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్ర పాల్గొని పాడే మోసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, మరియు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, ఎమ్మెల్యేవెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు మరియు మహిళ, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి





హసన్ పర్తి మండలం (**నవంబర్ 25 జనం రిపోర్టర్**): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎంజెఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందించారు ముఖ్యంగా రాష్ట్ర గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి ఎంజె ఎఫ్ కమిటీ కి ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు సందెల రాజు ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజు కుమార్,ఎర్ర కుమార్, జన్ను అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## కాపు వన సమారాధనను విజయవంతం చేయాలి



మొగల్తూరు(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): డిసెంబర్ 1వ తేదిన నరసాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కాపు వన సమారాధనకు సంఘస్థులంతా హజరై విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ కాపు సంఘ నాయకులు కోటి పలి సురేష్, కావలి నాని, పులపర్తి ప్రతాప్, కోటిపల్లి ఆనందరావు, మొగల్తూరు మండల నాయకులు తన్నీడి గిరి, బోణం నర్సింహరావు, గురుజు శ్రీను, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీను, కొత్తపల్లి బాబి, జంపా ప్రసాద్ లు మండలంలో పలు గ్రామాల్లో సోమవారం ఆహ్వానాలు అందించారు. నరసా పురం మండలం సీతారామపురంలోని కొండేటివారితోటలో నిర్వహించే ఈసమారాధనలో చిన్నారులు, య వకులకు క్రీడా పోటీలు, చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తారన్నారు. నియోజకవర్గంలోని సంఘస్థులంతా విధిగా హజరు కావాలని కాపు సంఘ నాయకులు కోరారు.

# పెళ్లి కార్డుతో ముద్దాయి ఆచూకీలబ్యం..



గుడిబండ (**నవంబర్ 25 జనం రిపోర్టర్**): 26 సంవత్సరాలు క్రితం జరిగిన మిస్టరీ కేసునుచేదించిన మడకశిర పోలీసులు భార్యపై అనుమానం తనకు పుట్టిన వాడు కాదని పిల్లవాడిని గొంతు నలిమి చంపిన కసాయి తండ్రి. మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ రాజ్ కుమార్ , గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్.మునిప్రతాప్ తో కలిసి కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్.పి వి.రత్న ఐపిఎస్ సంఘటన జరిగిన తేదీ : 2. అక్టోబర్.1998 ఫిర్యాదు చేసిన తేదీ : 18. అక్టోబర్.1998 తేదిన కరియమ్మ తనభర్త తిప్పేస్వామిపై గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అతనిపై గుడిబండ పోలీసులు కేసు నమోదు చేశారు మిస్టరీగా మారిన పాత కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశించారు.దీంతో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు రివ్యూ చేయడం జరిగింది. దీంతో పెనుగొండ సబ్ డివిజన్లో మిస్టరీగా మారిన కేసులపై డిఎస్పి వెంకటేశ్వర్లు దృష్టి సారించి దర్యాప్తు చేపట్టి కేసుల చేదింపలోపురోగతి సాధిస్తున్నారు కేసు నేపథ్యము26 సంవత్సరాల క్రితంగుడిబండ మండలం, దిన్నేహట్టి గ్రామస్తుడు గొల్ల చిత్తప్ప కొడుకు గొల్ల తిప్పేస్వామికి ఇప్పటికి 30 సం.ల క్రితం అదే గ్రామస్తురాలు తన మేనత్త పట్టేమ్మ కూతురు కరియమ్మతో వివాహం అయివుండి, వారికీ ఇద్దరు కొడుకులు సంతానం కలిగిఉండి, తిప్పేస్వామి తన భార్య కరియమ్మ, ఏప్రిల్ నెల, 1998 సం.లో తన రెండవ కొడుకు శివ లింగయ్యకు ప్రసవించింది అని, తిప్పేస్వామికి తన భార్య కరియమ్మ ప్రవర్తనపై అనుమానం ఉండి, తన చిన్న కొడుకు శివ లింగయ్య తనకు పుట్టలేదని అనుమానంతో తన చిన్నకొడుకు శివ లింగయ్య, వయస్సు 6 నెలలు అను చిన్న పిల్లవాడిని ఎలాగైనా చంపాలని అనుకుని ఉండి, సమయం కోసం ఎదురుచూస్తూ ఉండి 02 అక్టోబర్.1998 వ తేది ఉదయం 6.00 గంటలపుడు దసరా పండుగ సందర్భంగా తన గ్రామం దిన్నేహట్టిలో మారెమ్మ జమ్మికట్ట వద్ద వారి కులాచారం మేరకు ప్రదక్షిణలు చేయుటకు తన భార్యతో చెప్పి ఆమెను నమ్మించి తన భార్యను, చిన్న కొడుకు శివలింగయ్యను దిన్నేహట్టి దగ్గర పొలాలలో ఉన్న మారెమ్మ జమ్మికట్ట వద్దకు పిలుచుకునిపోయి అక్కడ తన భార్య కరియమ్మ తన కొడుకు శివలింగయ్యను ఎత్తుకుని జమ్మికట్ట చుట్టూ పదక్షిణలు చేస్తూ ఉండగా అప్పుడు తన భార్య ఎత్తుకున్న తన చిన్న కొడుకు శివలింగయ్య ను బలవంతంగా లాక్కొని పరిగెత్తి తన తండ్రి చిత్తప్ప మామిడి తోట వద్దకు పోయి అక్కడ తిప్పేస్వామి తన కొడుకు శివలింగయ్యను గొంతు పిసికి చంపి అక్కడే గుంత తవ్వి పూడ్చి వేసి సాక్ష్యం లేకుండ చేసి పారిపొయినాడు.పై విషయం గురించి కరియమ్మ 18. అక్టోబర్.1998 తేది తనభర్త తిప్పేస్వామిపై గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గుడిబండ పోలీసు వారు హత్య కేసు నమోదు చేసి, అప్పటి నుండి ముద్దాయి పరారీలో ఉన్నాడు గొల్ల తిప్పేస్వామి క్రిష్ణగౌడ, వయస్సు 55 సంవత్సరాలు సన్/ఆఫ్ చిత్తప్పగారి చిత్తప్ప, దిన్నెహట్టి గ్రామం - మండలపల్లి గుడిబండ మండలం, ప్రస్తుత పేరు కృష్ణ గౌడ, వయస్సు 55 సంవత్సరాలు జవరప్ప, ప్రస్తుత నివాసం న్యామనహల్లి గ్రామం, మావినకెరె పంచాయతి, హలేకోటే హోబులి, హొలెనరసిపుర తాలుకా, హసన్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం,ముద్దాయి అరెస్ట్ గురించి: గొల్ల తిప్పేస్వామికృష్ణ గౌడ్ సోమవారం 25 . నవంబర్.2024 తేది ఉదయాన్నే దిన్నేహట్టి గ్రామనికి వచ్చి తన తమ్ముడు చిత్తప్ప, తన చెల్లెలు కేంచమ్మలతో కలిసి భూమి బాగపరిష్కారాల గురించి అడిగి తరువాత మండలపల్లికి పోయి తనకు తెలిసిన పెద్దమనుష్యులతో భూమి బాగ పరిష్కరాల గురించి అడుగుదామని మండలపల్లి బస్సు స్టాండ్ వద్ద ఉండగా ఉదయం 10.00 గంటలకు మడకశిర సి.ఐ.రాజ్ కుమార్, గుడిబండ ఎస్.ఐ. వారి సిబ్బందితోపాటు మండలపల్లికి పోయి గొల్ల తిప్పేస్వామిని అరెస్టు చేసి, తన భార్య కరియమ్మ, తమ్ముడు చిత్తప్ప, చెల్లెలు కేంచమ్మలచే సదరు గొల్ల తిప్పేస్వామిని గుర్తింపు చేయించినారు. అరెస్టు చేసిన ముద్దాయి తిప్పేస్వామిని రిమాండ్ నిమిత్తం సోమవారం కోర్టులో ప్రవేశపెట్టారు చాలాకాలం నుండి ముద్దాయి హాజరుకోసం మడకశిర కోర్టులో పెండింగులో ఉన్న కేసులో సుమారు 26 సం.ల నుండి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయి తిప్పేస్వామిని చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసిన మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ రాజ్ కుమార్, గుడిబండ ఎస్ఐ, ముని ప్రతాప్ గారు, మరియు వారి సిబ్బందిని, జిల్లా ఎస్పీ .వి.రత్న ఐపీఎస్ పెనుగొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లుఅభినందించి వారికి తగిన రివార్డులు అందజేశారు నేరం చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ శ్రీమతి వి .రత్న ఐపీఎస్ గారు ఉన్నారు. 26 సంవత్సరాల పిల్లవాడు హత్య మిస్టరీ కేసును దర్యాప్తు చేసి కేసు చేదింపులు ఇందులో అందరూ ఒక టీం వర్క్ గా పనిచేసి ముద్దాయిని పట్టుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరించినా అధికారులకు సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు.పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు. మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్ గుడిబండ ఎస్సై ముని ప్రతాప్ కానిస్టేబుల్ మల్లికార్జున, పాతన్న, వెంకటేష్, నరేష్, మహమ్మద్ రఫీ,హొంగార్డ్ హరికుమార్ విలేకరుల సమావేశంలో ఎస్పీ పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు , పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, మడకశిర రూరల్ సి రాజకుమార్ , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ మిస్టరీ హత్య కేసు చేదింపులో ప్రతిభ చూపిన మడకశిర పోలీసులను జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ అభినందించారు

# సృష్టికి మూలం మహిళ



(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 25-11-2024 తేదీన వెలుగు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బాపట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నందు జెండర్ ప్రచారాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు గారి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు మాట్లాడుతూ భారతదేశం ప్రాచీన కాలము నుండి మాతృస్వామ్య దేశంగా ఉండేదనీ కాలక్రమంలో పితృస్వామ్య వ్యవస్థలోకి మార్పు చెందుతూ ఈ రోజున మహిళల పట్ల అక్కడక్కడ చిన్న చూపు చూడటం జరుగుతుందని ఇది ప్రస్తుత సమాజానికి మంచిది కాదనీ ప్రతి పురుషుడి విజయం వెనక ఒక మహిళ ఉంటుంది అనే వాస్తవము అందరికీ తెలుసు అని బాల్య వివాహాలు చేయటం నేరమని తెలిసిన అక్కడక్కడ బాల్యవివాహాలకు కొంతమంది పెద్దలు ముందుకు వస్తున్నారని ఇది ఎంత మాత్రం మంచిది కాదు అని అలానే గృహహింస పట్ల ప్రతి మహిళ అవగాహన కల్పించుకొని తన చుట్టూ ఎక్కడన్నా మహిళలు గృహ హింసకు గురి అయితే వారికి ఆసరాగా ఉండాలని అలానే గృహహింస చట్టాల పట్ల ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. 25-11-2024 నుండి 23-12-2024 వరకు జరిగే జాతీయస్థాయి జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రచార కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు అందరూ పాల్గొని మహిళలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి యస్.నిరంజన్ గారు మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల చదువుకోటానికి ప్రభుత్వం అన్ని విధాల అవకాశం కల్పిస్తుందని ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆడపిల్లలను బడి మాన్పించకుండా ఉన్నత చదువులు చదివించాలని తెలియజేసినారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.జ్యోతి గారు మాట్లాడుతూ బాల్యవివాహాల వలన ఆడపిల్లలకు ఆరోగ్య సమస్యలే కాకుండా కుటుంబ వ్యవస్థలో కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నది కాబట్టి పెళ్లి వయస్సు వచ్చేవరకు ఆడపిల్లను చదివించాలని అలా కాకుండా పెళ్లి చేద్దామని అనుకునే వారిపై కేసులను నమోదు చేసి పెళ్లి నిలుపుదల కూడా చేయటం జరుగుతుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జాతీయస్థాయి జెండర్ ప్రచార పోస్టర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి విడుదల చేయడం జరిగింది. అలానే మహిళల చేత ప్రతిజ్ఞ చేపించి నెలరోజుల కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ప్రతి మహిళకు అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో యం.లావణ్య గారు, వెలుగు ఏ.పి.యం డి.సురేష్, సిసి లు సుమలత, రత్నరాజు, ప్రకాష్, ప్రసాద్, మండల సమాఖ్య అకౌంటెంట్ యమున మరియు మండలంలోని గ్రామ సంఘం అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

# నేడు ఖనిలో, 75వ. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ.....



రామగుండం(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): రామగుండం:నవంబర్ 25. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... మంగళవారం ఉదయం 9:30 నిమిషాలకు, గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన, 75వ. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తెలిపారు. సోమవారం నాడు మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగయ్య ను తన క్యాంప్ ఆఫీసులో కలిసి, భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది. గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, మాట్లాడుతూ , బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే నేడు దేశంలోని సకలజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. దళిత బహుజన సామాజిక వర్గాలు అనగారిన వర్గాలు ఆర్థికంగా సామాజికంగా, విద్యాపరంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా చైతన్యవంతులై ఎదిగాలన్నదే బాబాసాహెబ్ అంబేద్కర్ అంతిమ లక్ష్యమని, తద్వారా రాజ్యాధికార దిశగా నడవాలన్నారు. 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 26వ. తేదీ నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన డిసెంబర్ 6 వరకు, భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం ఆత్మగౌరవ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. 26వ. తేదీన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి, రామగుండం శాసనసభ్యులు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ ను, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కాసిపేట లింగయ్య, సోమవారం సత్యనారాయణ, తోపాటు వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల దళిత సంఘాల నాయకులను, మేధావులను అన్ని వర్గాల వారిని ఆహ్వానించడం జరిగిందని, సకల జనులందరూ కుల మతాల కవితంగా పాల్గొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగుగురాళ్ల కిష్టయ్య, జిల్లా కోకన్వీనర్ గద్దల శశిభూషణ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్, శనిగరపు రామస్వామి, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి, ఏకు శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు ఎస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ధర్నాకు సిపిఎం మద్దతు



ఏలేశ్వరం,(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): ఏలేశ్వరం,మండలంలోని చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీ అర్ధాంతరంగా మూసివేయడంతో రోడ్డున పడ్డ కార్మికులు గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న ధర్నాకు సిపిఎం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పాకలపాటి సోమరాజు సోమవారం ధర్నా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూసి వేయడంతో సమీపాన 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. గత తొమ్మిది రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న ప్రభుత్వానికి సీమ కుట్టినట్టైనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా కార్మికులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన అంబటి



పొన్నూరు(**నవంబర్ 25 జనం రిపోర్టర్**): గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెంకట కృష్ణాపురం గ్రామంలో గత ఆదివారం ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సచివాలయ కన్వీనర్ అమ్మిశెట్టి తులసీ నాథ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పొన్నూరు వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అమ్మిశెట్టి తులసీనాథ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. క్షతగాత్రుల కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెదకాకాని మండల మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వరరావు , శివాలయం మాజీ చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు , చాగంటి మురళి కుమార్ రెడ్డి వైయస్ఆర్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగవారం - 26 - నవంబర్ - 2024

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి గార్లతో కలిసి స్వీకరించారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (113) దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి..



కరీంనగర్,(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ బి చంద్రకుమార్ విశ్రాంతర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ.... తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐదో వార్షికోత్సవ సదస్సు నిర్వహిస్తున్నందున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రైతు ఆత్మహత్యలను నివారించుతో సహనంతో కష్టాన్ని అధిగమించాలని ఆర్థిక ఇబ్బందుల వలన ఎవరు ఆత్మహత్యలు రైతులు చేసుకోరాదని రైతులకు ఆత్మ ధైర్యం కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు కనీస మద్దతు ధర చేయాలని ప్రభుత్వానికి కోరనుట తెలిపారు 50 సంవత్సరాలు దాటిన కౌలు రైతుకు రైతు కూలీలకు 15000 పెన్షన్ ఇవ్వాలని రైతులకు బీమా పంట కల్పించాలని అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని నివారించి సేంద్రియ ఎరువులను సబ్సిడీ ద్వారా అందించాలని నకిలీ విత్తనాలు అరికట్టాలని నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసే సంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కౌలు రైతు రక్షణ కల్పించి రైతులకు అందించే రుణ సాయం రైతుబంధు రుణమాఫీ సబ్సిడీ కొనసాగించాలని గిడ్డంగులు ఏర్పాటు చేసి పంటలు అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వివరించారు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అసైన్మెంట్ భూముల్లో ప్రభుత్వం తిరిగి తీసుకోకూడదని పరిశ్రమల వలన కాలుష్యం ఏర్పడి వ్యవసాయదారులకు నష్టం జరుగుతుందని పరిశ్రమల కొరకు రైతులకు నుండి భూమి సేకరణ చేసే భూమికి బదులు మరోచోట అదే స్థాయిలో భూమి ఇవ్వాలని తమ డిమాండ్లను ద్వారా డిమాండ్లను నెరవేర్చడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు రైతు సంక్షేమ సమితి హార్నిశలు రైతుల కోసం పాటుపడుతుందని ఈ సభను ఐదో వార్షికోత్సవాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి సభ్యులు మీ ఇంద్రసేన నరసింహ వర్ణ వెంకటరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించడం జరిగింది అనంతరం హైదరాబాదులో జరిగే ఐదవ వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయాలని వక్తలు కోరారు.

# రిటైలర్ వృత్తి పై అవగాహన



గుడిబండ(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** గుడిబండ మండల కేంద్రం పీ.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9వ 10వ తరగతి విద్యార్థులు సోమవారం మడకశిర హైపర్ మార్కెట్ ను విద్యార్థులు సందర్శించారు. అలాగే ప్రొడక్ట్,బిల్లింగ్,క్యుఆర్,స్కాన్,బార్కోడ్,కు విద్యార్థులు ఇన్వెంటరీ మేనేజ్మెంట్,ప్రొడక్ట్ అరేంజ్మెంట్ చేయి విధానంపై భౌతిక సూత్రాలు సంబంధించినటవంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.గోవిందప్ప , పి.డి సాయికృష్ణ,పి.ఈ.టి అజారుద్దీన్ ఒకేషనల్ టీచర్లు, సుష్మ ,సరస్వతి, హైపర్ మార్కెట్ మేనేజర్ బైసాని కళావతమ్మ,కీర్తి కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐఎం జిల్లా కార్యదర్శిగా వై, యాకయ్య ఎన్నిక....

రామగుండం(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** రామగుండం:నవంబర్ 25. సిపిఐ ఎం పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభలు నవంబర్ 23,24 తేదీల్లో ఎన్టిపిసి జ్యోతి నగర్ శ్రీ లక్ష్మీ కేశవ ఫంక్షన్ హాల్, కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో జయప్రదంగా జరిగాయి. ఈ మహాసభల్లో గత 3 సంవత్సరాలుగా జిల్లాలో చేసిన ఉద్యమాలు, పోరాటాలను సమీక్షించి రాబోయే మూడు సంవత్సరాలకు భవిష్యత్తు కర్తవ్యాల రూపకల్పన చేయడం జరిగింది. ఈ మహాసభల్లో ముఖ్య అతిథులుగా సిపిఐ ఎం.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి, జ్యోతి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ లు పాల్గొన్నారు. అనంతరం 5 మందితో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం,మొత్తం 15 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐఎం పెద్దపల్లి జిల్లా కమిటీ కార్యదర్శిగా వై.యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎరవెల్లి.ముత్యంరావు, ఏ.మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, ఎం. రామాచారి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా జి.జ్యోతి, బి,గణేష్, డి. కొమరయ్య, మెండే.శ్రీనివాస్, ఏం.సారయ్య, నాంసాని.శంకర్, సిపెల్లి. రవీందర్, కల్లేపల్లి. అశోక్, సిహెచ్. శైలజ, ఎన్. బిక్షపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి - చమర్తి జగన్ మోహన్ రాజు



నందలూరు,(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అధికారులు వేగంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు,ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం నాడు మండలంలోని పాటూరు,ఆడపూరు, నీలిపల్లె గ్రామాల్లో 76 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వికాసం అంటే గ్రామాల్లో నివసించే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడమే అని, అభివృద్ధి అంటే మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,అలాంటి లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముందుకెళ్తుందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ పల్లె సుబ్రహ్మణ్యం, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్ భాష, తాటి సుబ్బరాయుడు,మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ఆబూబకర్, ఎస్కే కరీమ్,యువ నాయకులు తేజాల ఆనంద్, జ్యోతి శివ, మాజీ ఎంపీటీసీ బీమా మునిస్వామి, తుంటి రమణయ్య,గంగనపల్లి శ్రీనివాసులు,బొబ్బిలి సుబ్బరాయుడు, గంధం గంగాధర్, బుర్ర సుబ్బరాయుడు,ఉప్పుశెట్టి రెడ్డయ్య, చామంచి పెంచలయ్య,గౌస్ బేగ్, మోదపోతుల రాము,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 1007 పాఠశాలలకు ఫెసిలిటేషన్ గ్రాంట్స్ విడుదల

జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి (1007) ప్రభుత్వ, స్థానిక సంస్థ మరియు ఆదర్శ పాఠశాలల పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తమై తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నెలలకు గాను రూ.1,68,93,000/- నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులను పైన పేర్కొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. దీని ద్వారా పాఠశాలల్లోని పరిసర ప్రాంతాలు మరియు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉండాల్సిన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పైన ఉంటుంది.

## ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాం

### సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్,(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** గంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ( శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి శాలవాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.చొప్పదండి నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశాము.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్,రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోద్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్గ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ఉద్యోగ భద్రత కై నిరసన




నందలూరు,(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** రాష్ట్రంలోని వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోం నైదియా దేవికి తమ డిమాండ్లపై వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, గౌరవ వేతనాన్ని 5 వేల నుండి పదివేల రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా, ఐదు నెలలు కావస్తున్నా ఇంకా పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించకపోగా, వాలంటీర్లను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటరీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మహేష్, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటరీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మీనా, సాయి కృష్ణ, గురుస్వామి, సూరి, సుబ్రహ్మణ్యం రెడ్డి, సుధీర్ కుమార్, కమాల్, మహిళా వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన చిన్నారులు ధర్మారవు శివాని, శిల్పానికి పెద్దదిక్కైన విఎచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల.హరీష్ రెడ్డి....



రామగుండం(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** రామగుండం:నవంబర్ 25. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన చిన్నారులకు పెద్దదిక్కైన వ్యాల హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గ పరిధిలోని స్థానిక లింగాపూర్ గ్రామంలో, తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా, తమ జీవితాన్ని కష్టంగా వెళ్లదీస్తున్న ధర్మారవు శివాని, శిల్పాని, గ్రామస్తుల సహకారంతో, దాతల భరోసాతో చదువును కొనసాగిస్తూ, నర్సింగ్ విద్యను పూర్తి చేసి, వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగానికి ఎంపికయ్యారు ఈ క్రమంలో వారి శిక్షణను పూర్తి చేసుకొని ఉద్యోగం లో చేరడానికి మూడు నెలల సమయం పడుతుంది, ఈ మూడు నెలల కాలం, ప్రైవేటు వసతి గృహంలో ఉంటూ తమ శిక్షణ కాలాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని, దానికి అయ్యే ఖర్చు పెట్టుకునే పరిస్థితుల్లో తాము లేమని, కొంత ఆర్థిక సాయంని అందిస్తే శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగంలో చేరతామని, శివాని, శిల్పాని తెలిపారు. ఇదే విషయమై సాయం కోసం స్థానికుడు నిమ్మరాజుల రవి విఎచ్ఆర్ ఫౌండేషన్ ని సంప్రదించారు, ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి శివాని,శిల్పాని లకు హాస్టల్ ఫీజ్ కు అవసరమైన మొత్తం 15000/- రూపాయలను అందించాలని ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు. వారి ఆదేశానుసారం సోమవారం హరీష్ రెడ్డి తల్లిదండ్రులు, వ్యాల్ల అనసూర్య - రాంరెడ్డి ఆ మొత్తాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ విఎచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, అలాగే స్థానికులు కాసర్ల మల్లేష్, గంగారపు వెంకటేష్, కాసర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభస్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...



రామగుండం(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** రామగుండం:నవంబర్ 25.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలైన పెద్దకల్వలలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డిఒ బి.గంగయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గిరి ప్రదక్షిణ కు విశేష స్పందన తరలివచ్చిన వేలాది భక్తులు..!!

### మాణిక్ ప్రభు.. సంస్థాన్ - బాల మార్తాండ మహారాజ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (**నవంబర్ 25 జనం రిపోర్టర్):** వికారాబాద్: ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి మాణిక్ ప్రభు సంస్థాన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే అనంత గిరి ప్రదక్షిణకు విశేష మైన స్పందన వచ్చింది . వేలాదిగా భక్తులు తరలి వచ్చారు . మాణిక్ ప్రభు సంస్థాన్ బాల మార్తాండ మహరాజ్ , అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు , హిందూ జనశక్తి నాయకులతో ఈ యాత్ర ఉదయం సమయం 5: గంటలకు రాజీవ్ నగర్ లోని భవాణీ మాత ఆలయం నుండి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ మేకల గండి నండి శుభం ఫంక్షన్ హాలు , గోదుమ గూడా మీదుగా జైదు పల్లి,కేరెల్లి సత్యసాయి కేంద్రం వరకు చేరుకుంది. అక్కడి నుండి భక్తుల భజనల మధ్య బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి యాత్ర చేరుకుంది. భక్తులు స్వామి వారి ఆలయంలో సామూహిక భజనలు నిర్వహించారు . అనంతరం అన్న వితరనలో పాల్గోన్నారు. అనంతరం బండ భావి హనుమాన్ ఆలయం మీదుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం చేరుకుని యాత్ర ముగిసింది. ఈ గిరి ప్రదక్షిణ యాత్రకు ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మునిసిపల్ చైర్మన్ చిగుళ్ళ పల్లి రమేష్ కుమార్ హాజరు కాగా హిందూ జన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, హిందూ జనశక్తి రంగారెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మాధవ రెడ్డి, ఇందు జనశక్తి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడుసారా జగన్,అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు అప్రమాది నర్సింలు , న్యాలంప్రకాష్, కౌకుంట్ల వెంకటేష్, కొత్తగడి అంజిరెడ్డి, శ్రీదర్ రెడ్డి , నరసింహారెడ్డి, జైపాల్ రెడ్డి, సారా ప్రభాకర్,నరోత్తం రెడ్డి , డాక్టర్ రాజశేఖర్ , గడిగే శివరాజ్ , యాదగిరి , మోహన్ రెడ్డి , టైలర్ ప్రభాకర్, మున్నూరు నర్సింలు, వెంకటే,లక్ష్మి మాలీష్ బాల్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి,మాధవి, విజయలక్ష్మి, రఘు పంతులు, కళ్యాణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ రోజు శ్రీవారి చక్ర స్నానం తో జాతర ఉత్సవాలు ముగింపు



వికారాబాద్ జిల్లా ప్రతినిది(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి జాతర ఉత్సవాలు నేటి స్వామి వారి చక్ర స్నానం తో ముగిశాయి..జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుటకు సహకరించిన రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, ఎలక్ట్రికల్,వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి, అటవీ శాఖ , తదితర శాఖల అధికారులు ఉద్యోగులకు అందరికీ,మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రింట్ - ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అందరికీ పేరు,పేరున ప్రత్యేక ధన్యవాదాలు ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం, ఆలయ ఈవో, టీ నరేందర్ తెలిపారు.



## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ౨ వ్యక్తికి తీవ్ర గాయాలు



నందలూరు,(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** కడప - చెన్నై ప్రధాన జాతీయ రహదారి లోని కన్యకా చెరువు కట్ట పై ఉన్న పెట్రోల్ బంకు వద్ద సోమవారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో బైకు నడుపుతున్న వ్యక్తి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే కడప నుండి కోడూరు కు వెళ్తున్న కోడూరు తాహసిల్దార్ మహబూబ్ చాంద్ కారు మండలం లోని చెన్నయ్య గారి పల్లెకు చెందిన నరసింహులు పెట్రోల్ కోసము రోడ్డు దాటుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న తాహసిల్దారు వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసింహులు రెండు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాల పాలైన నరసింహులను 108 వాహనం లో కడప రిమ్స్ కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి



నార్పల(**నవంబర్ 25 జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు సిఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ సోమవారం రోడ్డు నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటోలలో అధికంగా ప్రయాణికులను ఎక్కించుకోరాడదని, అతివేగం ప్రమాదకరమని తెలిపారు. ఆటో డ్రైవర్లు కచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయాణికుల భద్రత కాపాడాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్ల పై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అప్రమత్తతతో ఆటో డ్రైవర్లు వివరించాల్సి ఉందని తెలిపారు. ఆటో డ్రైవర్లు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకొని, అధిక లోడు తో ఉంటే కచ్చితంగా చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లందరూ రోడ్డు నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని తెలిపారు.

